# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## అనంతపురము-హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ

**రెఫరెన్స్ నెం. అర్.సి నెం.279/2019/LPS తేది.31-12-2019**

అనంతపురము - హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో **"పేదలందరికీ ఇళ్లు పథకము"** కొరకు భూమిని పూలింగ్ విధానము ద్వారా చేపట్టెందుకు ఆసక్తి వ్యక్తీకరణ (Expression of Interest) నోటిఫికేషన్ ఆహ్వానము.

సెక్షన్ 5(4) (సి) ప్రకారము, క్రింది సంతకం దారుడు అనంతపురము -హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ (అహుడా) పరిధిలోని భూమిని పూలింగ్ విధానము (LPS) ద్వారా పేదలందరికీ ఇళ్లు పథకము క్రింద ఇళ్ళు మరియు ఇంటి స్థలముల కొరకు సేకరించుటకు ఇందుమూలముగా నోటిఫై చేయుచున్నారు. అంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చట్టం, 2016 (ఆక్ట్ 5/2016) విభగాం 17(4), చాప్టర్-(5) కింద భూమిని పూలింగ్ పథకం ద్వారా (LPS) సేకరించబడును.

అందువలన పేదలందరికీ ఇళ్లు పథకమునకు భూములను అప్పగించుటకు ఆసక్తి/సిద్దంగా ఉన్న భూమి యజమానుల నుండి అహుడా భూమిని పూలింగ్ విధానము (LPS) కింద అభివృద్ధి మరియు భాగస్వామ్యం కోసం తమ భూములను ఇచ్చువారి నుండి అహుడా ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తుంది. అహుడా వారు అంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2016 (ఆక్ట్ 5/2016) నందలి సెక్షన్ 18 ప్రకారం మౌళిక సదుపాయాల అభివృద్ధి చేసి భూమి యజమానులకు వారి వాట అభివృద్ధి స్థలం తిరిగి ఇవ్వడం జరుగుతుంది. అయితే అహుడా మరియు భూమి యజమానుల మధ్య భూమి వాటా నిష్పత్తి ప్రతిపాదన మూల్యంకనం తర్వాత ప్రభుత్వం వారిచే నిర్ణయిచబడుతుంది. అహుడా ప్రాంతం అంటే, అహుడా యెక్క పరిధి వివరాలు ఫారం-1 లో చూపబడినవి. ప్రశ్నలు మరియు సలహాలను ఫారం-2 లో సమర్పించవలెను మరియు సమ్మతిని ఫారం-3 ద్వారా తేది 30-01-2020 సాయంత్రం 5గం॥ లోపు తెలియచేయవలెను. ఈ వివరములన్నియు అహుడా వెబ్ సైట్ **www.ahuda.org** నందు పబ్లిక్ రెఫరెన్స్ కొరకు ఉంచడమైనది.

పేదలందరికీ ఇళ్లు పథకము క్రింద సేకరించబడిన భూమిని అభివృద్ధి చేసిన తదుపరి భూమి నిష్పత్తి (కేటాయింపు) భూమి పూలింగ్ పథకము (LPS) క్రింద ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2016 (ఆక్ట్ 5/2016) సెక్షన్ 27(1) ననుసరించి ఉంటుంది.

ఆసక్తి గల భూమి యజమానులకు తేది 09-01-2020 న ఉదయం 11.00 గంటలకు ముఖాముఖి సమావేశం అహుడా కార్యాలయం లో జరుగును.

<u>చిరునామా</u>

అనంతపురము-హిందూపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (అహుడా)

Door No: 11-86

జాయింట్ కలెక్టర్ బంగ్లా దగ్గర

అనంతపురము-515001

వైస్-ఛైర్ పర్సన్ 31/12/2019

అహుడా

అనంతపురము.

31/12/2019 Secretary.

**<u>సంప్రదించవలసిన వారు</u>**

(1) శ్రీ. G. చిన్నయ్య
సెక్రటరి మరియు డిప్యూటి కలెక్టర్
అహుడా, అనంతపురము
Cell No: +91-6281667223

(2) శ్రీ. P. హరి ప్రసాద్ రెడ్డి
డిప్యూటి తహసిల్దార్
అహుడా, అనంతపురము.
Cell No: +91-9381915693